
www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY



తెలంగాణ దిక్సూచి

బుధవారం | 10 | డిసెంబర్ | 2025 | పేజీలు: 08

## ప్రజల చేరువలో పాలన

### కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి విగ్ర ఆవిష్కరణ

### మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్ రెడ్డి రాధిక గుప్తాలు






మేడ్చల్, అక్షిత బ్యూరో : మెరుగైన సేవలం దించేందుకు అధికార యంత్రాంగం ప్రజలకు చేరువలో ఉందని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా మంగళ వారం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఐడిఓసి ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని జిల్లా ..మిగతా 2లో

## "సోనియా త్యాగంతోనే తెలంగాణ కల సాకారం"

### ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



జడ్చర్ల, అక్షిత ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన జన్మదిన కార్యక్రమంలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ "ఆంధ్ర రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినా, తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం ఎలాంటి సందేహం లేకుండా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత తల్లి సోనియా గాంధీదే" అని పేర్కొన్నారు. సోనియా గాంధీ త్యాగం వల్లే నేటి తెలంగాణ ప్రజల కల నిజమైందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## స్వతంత్రుల జోరు.. ప్రచార హోరు



### పార్టీలకు దీటుగా ప్రచారం... ఊహించని పోటీ!

### ఖర్చుకూ వెనకాడని ఆశావాహులు...

### వందల మందితో ర్యాలీలు హోరెత్తిస్తున్న అభ్యర్థులు!



వలిగొండ/ అక్షిత న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల పోరులో ఈసారి స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థులు ఊహించనిరీతిలో దూసుకుపోతున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులకు ఏమాత్రం తీసిపో కుండా, వారికి వీటుగా తమ ప్రచారాన్ని హోరెత్తి స్తూ గ్రామంలో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నారు. అంచనాలు తలకిందులు సాధారణంగా పార్టీ అభ్యర్థులకే ఎక్కువ వనరులు, మద్దతు ఉంటుందని భావిస్తారు. కానీ, ఈసారి ఎన్నికల్లో అనేక గ్రామాల్లో స్వతంత్రులు తమ ..మిగతా 2లో

## సోనియమ్మా తెలంగాణ నిను మరువదమ్మా !

### షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

### షాద్ నగర్‌లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

3



## బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసుకోవాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ : గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె కనగల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల సామాగ్రిని, బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్సులను పరిశీలించారు. అలాగే సాయిరాం ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను ..మిగతా 2లో

## బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**

సందర్శించి అక్కడ కావలసిన పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. ఓటరు జాబితా వివరాలు సరిగా ఉన్నాయో లేదో తనిఖీచేసుకోవాలన్నారు.బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు. బ్యాలెట్ బాక్స్ లు అన్ని ఓపెన్ అవుతున్నాయో లేదో చెక్ చేసుకోవాలని, డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు.సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కల్పించాలని, చివరిగా ఉన్న పోలింగ్ కేంద్రాలకు ముందుగా బస్సులను పంపించాలని చెప్పారు. విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, మూత్రశాలలు, లైటింగ్ , పార్కింగ్ ప్రదేశాలు, వచ్చిపోయే దారులలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జడ్పీ సీఈఓ శ్రీనివాసరావు, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి , ,తహసిల్దార్ పద్మ, ఎంపీడీవో వేద రక్షిత, ఎంఈఓ పద్మ, కలెక్టర్ వెంట ఉన్నారు.

## ప్రజల చేరువలో పాలన

**మొదటి పేజీ తరువాయి...**

అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, ఆర్డిఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు. తెలంగాణ సాంస్కృతిక కళాకారులు ఆలపించిన ప్రభుత్వ ప్రజా పాలన, సంక్షేమంపై పాడిన పాటలు అందరిని ఎంతగానో అలరించాయి..

## రాయన గూడెం సర్పంచ్‌గా గుండు రామాంజిగౌడ్ ఏకగ్రీవం



**గరిడేపల్లి, అక్షిత న్యూస్ :** గరిడేపల్లి మండలం రాయని గూడెం గ్రామ చరిత్రలో సువర్ణ అధ్యయనం కొత్త యుగానికి అధ్యయనం పలికిన గ్రామ ప్రజలు, అన్ని పార్టీల నాయకులు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చేస్తున్నటువంటి అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలకు రాయన గూడెం ప్రజలు, ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా నిలబడిన గుండు రామాంజి గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో రాయని గూడెం ఎంతో అభివృద్ధిలో ముందుండాలని కోరారు.

## మ్యాట్స్ పంపిణీ



**వరంగల్, అక్షిత బ్యూరో:** అంగన్వాడీ కేంద్రాల్లో ఉపాధ్యాయులు సుభాషిని, జ్యోత్స్న లు నిర్వహిస్తున్న కేంద్రాల్లో పిల్లల సౌకర్యార్థం కూర్చోవడానికి వీలుగా ఉండేందుకు. మ్యాట్స్ పంపిణీ చేసినట్లు దాత డా,రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన జర్నలిస్ట్ నాయకులు జక్కుల విజయ్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. ప్రభుత్వ సేవలు అందించడంలో క్షేత్రస్థాయిలో మౌలిక వసతులు సరిచూసుకోవాలని ఈ రకమైన సేవలు చేస్తున్న నిర్వాహకుల సేవలు అభినందనీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు అంగన్వాడి ఆయాలు స్థానికులు పాల్గొన్నారు.

# స్వతంత్రుల జోరు.. ప్రచార హోరు

**మొదటి పేజీ తరువాయి...**



వ్యక్తిగత పలుకుబడి, ప్రజాదరణ, స్థానిక సమస్యలపై వారికి ఉన్న పట్టుతో పార్టీల అంచనాలను తలకిందులు చేస్తున్నారు. స్వతంత్రులు కేవలం ఇంటింటి ప్రచారానికే పరిమితం కావడం లేదు. పార్టీ అభ్యర్థులు నిర్వహించే విధంగానే, భారీ ర్యాలీలు, సభలు, ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఖర్చుకు వెనకడుగు లేదు నిధులు, ఖర్చు విషయంలో ఈ స్వతంత్ర అభ్యర్థులు ఏమాత్రం వెనకాడటం లేదు. తాము గెలుస్తామనే ధీమాతో, ప్రజల మద్దతు ఉందనే నమ్మకంతో ప్రచారానికి లక్షల్లో ఖర్చు పెట్టడానికి సిద్ధపడుతున్నారు. పోలింగ్ సామగ్రి, వాహనాలు, వాలంటీర్ల నిర్వహణకు పెద్ద మొత్తంలో వెచ్చిస్తున్నట్లు సమాచారం. వందల మందితో ప్రచారం చాలా చోట్ల, స్వతంత్ర అభ్యర్థులు తమకు మద్దతిచ్చే వందల మంది కార్యకర్తలు, అభిమానులు, యువతతో కలిసి గ్రామాన్ని చుట్టివస్తున్నారు. డప్పులు, మైకులు, నినాదాలతో కూడిన ఈ ర్యాలీలు గ్రామాన్ని హోరెత్తిస్తున్నాయి. ఈ భారీ ప్రచార తీరు పార్టీల అభ్యర్థులకు సైతం గట్టి సవాల్ విసురుతోంది. ముఖ్యంగా యువత ఈ స్వతంత్రుల వైపు మొగ్గు చూపుతుండడం విశేషం. ప్రజలు కూడా పార్టీలకు అతీతంగా, వ్యక్తిగతంగా మంచి పనులు చేసే అవకాశం ఉన్న అభ్యర్థులను ఎన్నుకోవడానికి ఆసక్తి చూపుతున్నట్లు గ్రామంలో చర్చ జరుగుతోంది. ఈ పరిణామం ఎన్నికల ఫలితాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి.

# పారదర్శకంగా తొలి విడతకు సంసిద్ధం

**జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి**



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి తెలియజేశారు. డిసెంబర్ 11న జరిగే మొదటి దశ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు, పోలింగ్ తర్వాత చేపట్టాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో నిర్వహించనున్న మొదటి విడత 5 మండలాలు 87 గ్రామ పంచాయతీలు, 780 వార్డులకు గాను 5 గ్రామ పంచాయతీల సర్పంచి,104 వార్డు మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా మిగిలిన 82 గ్రామ పంచాయతీ సర్పంచులు, 675 వార్డు మెంబర్ల ఎన్నికలను పారదర్శకంగా సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. మొదటి విడత ఎన్నికలు నిర్వహించనున్న 5 మండలాల్లో డిసెంబర్, 9న సాయంత్రం 5 గంటల నుండి ప్రచార పర్వం ముగుస్తుందని, అంతేకాకుండా అన్ని వైన్ షాపులు



ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు మూసివేయించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ప్రిపోల్ ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో పోలింగ్ సిబ్బందికి అవసరమైన పోలింగ్ మెటీరియల్, బ్యాలెట్ బాక్సుల పంపిణీ, రూట్ వారిగా సిబ్బంది తరలింపు వంటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పోలింగ్ రోజు పోలింగ్ మేనేజ్మెంట్ పై పోలింగ్ సిబ్బందికి పూర్తి స్థాయి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు 936 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 1189 ఒ .పి. ఒలు వెరసి 2125 మంది సిబ్బందిని మూడవ ర్యాండమైజెషన్ ద్వారా ఆయా గ్రామ పంచాయతీలకు కేటాయించినట్లు తెలిపారు. బుధవారం ఉదయం 9.00 గంటల వరకు పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకొని పోలింగ్ మెటీరియల్ తీసుకొని సాయంత్రం 5 గంటల లోపు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకునే విధంగా రూట్ వారిగా బస్సులు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. డిసెంబర్ 11న ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రారంభించి మధ్యాహ్నం 1.00 గంట వరకు పూర్తి చేసుకొని అనంతరం అదే రోజు అక్కడే లెక్కింపు పూర్తి చేసి ఫలితాలు ప్రకటించే విధంగా సిబ్బందికి శిక్షణ ఇవ్వడంతో పాటు తగిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. అదేరోజు ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించేందుకు నోటీస్ జారి చేసే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రంలో 144 సెక్షన్ అమలు, సమస్యాత్మక, సున్నితమైన ప్రాంతాల్లో వెబ్ కాస్టింగ్, 39 మంది మైక్రో అబ్జర్వలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకు ఉదయం 9, 11, 1.00 గంట వరకు పోల్ శాతం ఎప్పటికప్పుడు తెప్పించుకొని టి.పోల్ లో నమోదు చేసే విధంగా ఏర్పాట్లు చేసుకున్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తే ఏర్పాట్లు ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రచారం ముగిసిన గ్రామాల నుండి ఇతర ప్రాంతాలకు సంబంధించిన వ్యక్తులను పంపించే విధంగా పోలీసు అధికారులకు సూచించినట్లు తెలియజేశారు. ఎన్నికల నిర్వహణ పర్యవేక్షించేందుకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యా నాయక్, ఎనికల వ్యయ పరిశీలకులు యం శ్రీనివాసులు, డిపిఓ తరుణ్ చక్రవర్తి, డివిజనల్ పంచాయతీ అధికారి రఘుపతి రెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వర రావు, జిల్లా రవాణ అధికారి మానస, నోడల్ అధికారులు తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY

# సోనియమ్మా తెలంగాణ నిను మరువదమ్మా !

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**షాద్ నగర్‌లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు**



**షాద్ నగర్, అక్షిత న్యూస్ :** 4 కోట్ల ప్రజల ఆకాంక్షను గౌరవిస్తూ.. అప్పటి కేంద్ర ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాన్ని తీసుకున్న సోనియా గాంధీని తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు ఎమ్మెల్యే తినిపించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుపై డిసెంబర్ 9న సోనియాగాంధీ నాయకత్వంలోని నాటి యూపీఏ ప్రభుత్వం అధికారిక ప్రకటన చేసిన రోజు ఇదేనని అన్నారు. 4 కోట్ల ప్రజల ఆకాంక్షను గౌరవిస్తూ.. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేత నిర్ణయం తీసుకుందని గుర్తు చేశారు. ఎన్ని అడ్డంకులు, ఆటంకాలు ఎదురైనా సోనియా గాంధీ తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర కాంక్షలను సాకారం చేశారని అన్నారు. అందుకే ఇవాళ తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించామని, నేడే సోనియా గాంధీ పుట్టినరోజు జరుపుకోవడం సంతోషదాయకమని అన్నారు. రాష్ట్రంలోని అన్ని కలెక్టరేట్ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నాయని, తెలంగాణ అభివృద్ధి వైపు పురోగమిస్తోందని ఎమ్మెల్యే శంకర్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, అగ్గనూర్ బస్వం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, ముబారక్, అర్జున్ లక్ష్మణ్, బచ్చలి నరేష్, ప్రవీణ్, మహమ్మద్ ఇబ్రహీం, జాఫర్, మున్నా, వెంకట్ రెడ్డి, రాజు నాయక్, దాకం మనీష్, చిన్న, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ మద్దతుదారులను గెలిపించండి

**మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**

**చింతగూడెం గ్రామంలో ఎన్నికల ప్రచారం**





**షాద్ నగర్, అక్షిత న్యూస్ :** గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి తెలిపారు. మంగళవారం ఫరూక్నగర్ మండలం చింతగూడెం గ్రామంలో రిమోట్ గుర్తుతో చేస్తున్న కాంగ్రెస్ మద్దతు దారు నెక్కొండ నరేష్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, పేదల సంక్షేమం, మౌలిక వసతుల కల్పన, యువతకు ఉపాధి అవకాశాలు వంటి ముఖ్య అంశాలపై కాంగ్రెస్ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో అధికార పార్టీ మద్దతుదారులు గెలిస్తే అభివృద్ధి పరంగా గ్రామాలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. నెక్కొండ నరేష్ విజయం గ్రామానికి కొత్త మార్పులకు నాంది అవుతుందని ఆయన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో గతంలో ఎన్నడూ లేనట్టుగా పల్లె సీమలు ప్రగతి వైపు దూసుకుపోతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ప్రచార కార్యక్రమానికి షాద్ నగర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంకల్ల చెన్నయ్య మరియు మాజీ కౌన్సిలర్ మురళి అప్పి అదే విధంగా భారీ ఎత్తున మహిళలు, యువకులు, పెద్దలు గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రచారంలో ముమ్మరంగా దూసుకెళ్తున్న వార్డు మెంబర్

**వార్డు అభివృద్ధి కోసం గ్యాస్ స్టవ్ గుర్తుకు ఓటయ్యండి**

**సర్పంచ్ అభ్యర్థి ఉంగరం గుర్తుకు ఓటేయండి**

**కందిమల్ల గోపాల్ రెడ్డిని గెలిపించండి**

**నీర్నెముల 6వ వార్డు అభ్యర్థి ముత్యాల కిషన్**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట మండలం నీర్నెముల గ్రామంలో స్థానిక ఎన్నికల వాతావరణం వేడెక్కింది ఈ తరుణంలో కాంగ్రెస్ 6వ వార్డు అభ్యర్థి ముత్యాల కిషన్ తన గ్యాస్ స్టవ్ గుర్తు మీద ప్రజల అమూల్యమైన ఓటు వేయాలని ఇంటింటి ప్రచారంలో ముమ్మరంగా దూసుకు వెళ్తున్నారు. అదేవిదంగా గ్రామ సర్పంచ్ అభ్యర్థి కందిమల్ల గోపాల్ రెడ్డి ఉంగరం గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా ఎన్నుకుంటే నీర్నెముల గ్రామాన్ని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో అభివృద్ధి చేస్తామని పలు హామీలు ఇస్తున్నారు.గ్రామ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.వీరి వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు చిన్నలు పెద్దలు భారీ జన సందోహం మధ్య ప్రచార హెూరు సాగుతుంది.

# ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**కొత్తూరు సీఐ నర్సయ్య**



**షాద్ నగర్, అక్షిత న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ఎలాంటి ఒత్తిళ్లు, బెదిరింపులు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని కొత్తూరు సీఐ నర్సయ్య సూచించారు. పంచాయతీ ఎన్నికల సందర్భంగా సిఐ నర్సయ్య మాట్లాడుతూ..ఎన్నికల రోజున ఎలాంటి వర్గం లేదా వ్యక్తుల ఒత్తిడికి లొంగవద్దని సూచించారు. ఎన్నికల నిబంధనలను ఎవరైనా ఉల్లంఘిస్తే తమకు సమాచారం అందజేయాలని సూచించారు. అమాయక ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు డబ్బు-మద్యం, పంపిణీలు,గుంపులుగా తిరుగుతూ ఉద్రిక్తతలు రేపే చర్యలు గమనించిన వెంటనే సంబంధితులపై కేసులు నమోదు చేస్తామని సీఐ నర్సయ్య స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# పంచాయతీ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** స్థానిక సంస్థలను బలోపేతం చేసే గ్రామపంచాయతీ డిసెంబర్ 14 వ తారీకు నుండి నిర్వహించబోయే ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమం మిర్యాలగూడ లోని రైతు వేదిక నందు నిర్వహించడం జరిగింది.

ఈ శిక్షణ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషగిరి శర్మ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పాల్గొనే అధికారులు ఎన్నికల విధులపై అవగాహన కలిగి ఉండి ఎన్నికలను ప్రశాంతంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించడానికి ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు గుడిపాటి కోటయ్య ద్వారా నిర్వహించామని దీనిని అధికారులు సద్వినియోగం చేసుకొని ఎన్నికల నియమావళి పై పూర్తి అవగాహన ఏర్పాటు చేసుకోవాలని, బ్యాలెట్ బాక్స్ లను ఎలా సీల్ చేయాలి, వాటిని ఎన్నికల్లో ఎలా ఉపయోగించాలో ప్రత్యక్షంగా బాక్సులను ఉపయోగించి శిక్షణ ఇచ్చామని, ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ పేపర్ అకౌంట్, పిఓ డైరీ, పీఓ ప్రకటన లను పూరించడం, వాటి ద్వారా ఓటరు ఓటు హక్కును వినియోగించుకునేటట్లు చూడాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలు, జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు గుడిపాటి కోటయ్య, సైదిరెడ్డి, మండల పంచాయతీ అధికారి మాతంగి రమేష్, మండల పరిషత్ సూపరింటెంట్ కరుణాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## దొంగలమర్రి సమీపంలో దుర్వాసన

**ఇబ్బందుల్లో వాహనదారులు**



**కొడిమ్యాల, అక్షితన్యూస్ :** జగిత్యాల, కరీంనగర్ ప్రధాన రహదారిలోని కొడిమ్యాల మండలం దొంగలమర్రి పోలీసు చెక్ పోస్ట్ సమీపంలోని అటవీ(గుట్ట)ప్రాంతంలో గత 10 రోజుల నుండి దుర్వాసన వెదజల్లుతోంది. ఈ ప్రధాన రహదారి మీదుగా వెళ్లే వాహనదారులు, ప్రయాణికులు దుర్వాసనతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు దుర్వాసనకు గల కారణాలను తెలుసుకొని దుర్వాసన నుండి విముక్తి కల్గించాలని కోరుతున్నారు.

**యుటిఎఫ్ ఇబ్రహీంపట్నం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా సలవాలా**

## నరసింహ, జహీర్ ఆజాద్ ఏక గ్రీవఎన్నిక



**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఇబ్రహీంపట్నం మండల శాఖ నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా సలవాల నరసింహ, ఎస్.కె.జహీర్ ఆజాద్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఉపాధ్యక్షులుగా కొరివి రవి, బి అరుణ , కోశాధికారిగా జె శ్రీనివాస్, జిల్లా కౌన్సిలర్ గా కిరణ్ కుమార్, గోపాల్, విజయ్ కాంత్, బొందయ్య , సోషల్ మీడియా కన్వీనర్ గా కె. శ్రీనివాస్ , వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ కన్వీనర్ గా డి .భాగ్యశ్రీ , మండల కన్వీనర్ గా డి నరసింహ, రవీందర్,ఝాన్సీ,రామ్ లక్ష్మీనారాయణ,తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, జిల్లా కోశాధికారి జగన్నాథ్ శర్మ జిల్లా కార్యదర్శి వై రామకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడే సంఘం టీఎస్ యుటిఎఫ్ అని పెండింగ్లో ఉన్న అన్ని బిల్లులు తొందరగా విడుదల చేయాలని తక్షణమే పిఆర్సి ప్రకటించాలని ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎం.బి. సి చైర్మన్ జెరిపేట్ జైపాల్..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ లో ఎల్లమ్మ, పోచమ్మ ఆలయం లో మంగళ వారం రోజు నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవమునకు హాజరై పూజా కార్యక్రమాల్లో పాలుపంచుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కవి రాజ్, సూర్య రాథోడ్ జర్నలిస్ట్ బండి రామకృష్ణ గౌడ్ లను స్టాలిన్ నగర్ కాలనీవాసులు మైదంశెట్టి రమేష్, హనుమంత రావు, శంకర్ గౌడ్ లు వారిని శాలువాలతో సత్కరించి సన్మానించించారు. కన్నుల పండుగల జరిగిన అమ్మ వారి కళ్యాణ మహోత్సవం లో భక్తులు, వివిధ పార్టీలకి చెందిన నాయకులు, ప్రజలుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికలను సజావుగా నిర్వహిద్దాం

**వరంగల్ సిపి**




**వరంగల్, అక్షిత బ్యూరో:** పకడ్బందీ ఏర్పాట్ల నడుమ పంచాయితీ ఏన్నికలను సజావుగా నిర్వహించుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో మంగళవారం వీడియో సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు, ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా తొలి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు జరిగే పోలీస్ స్టేషన్ అధికారులతో ముచ్చటిస్తూ ఎన్నికలు ముందు,ఎన్నికల రోజు, ఓట్ల లెక్కింపు సమయంలో స్టేషన్ అధికారులు తీసుకుంటున్న బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఎన్నికల రోజు, ఎన్నికలు అనంతరం నిర్వహించే బడే ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తీసుకొవాల్సిన ముందస్తు బందోబస్తూ ఏర్పాట్లు, అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బంది నియామకం, బ్యాలెట్ పత్రాల పంపిణీ కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాల్సిన బందొబస్తు ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ అధికారులకు పలుసూచనలు చేసారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్మాట్లాడుతూ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేయాల్సి వుంటుందని. ప్రధానంగా ఎన్నికల సమయంలో పోలీస్ అధికారులు గ్రామాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, పోలీస్ కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో గుంపులుగా లేకుండా జాగ్రత్త పడాలని, పోలీంగ్ కేంద్రాలోకి ఓటర్లు వచ్చి వేళ్ళే మార్గాలు కేవలం ఒక్కటే మార్గం వుండాల చూసుకోవాలని, ఏద్కైన సమస్య తలెత్తినప్పుడు సంబంధిత అధికారులను సమచారం ఇవ్వడంతో అదనపు పోలీసులను రప్పించుకోవాలని. పొలింగ్ సమయంలో ముగిసిన వెంటనే పోలింగ్ కేంద్రంలోని ఎవరిని అనుమతించకుండా, అప్పటి వరకు వున్న ఓటర్లను మాత్రమే ఓటేంసేందుకు అనుమతించాలని, పోలింగ్ పరసరాల్లో ప్రచారం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఓట్ల లెక్కింపు సమయంలో పోలీసులు మరింత అప్రమత్తం వుండాలని, ఓట్ల లెక్కింపు పూర్తయి సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు ఎన్నిక అయ్యే వరకు పోలీస్ బందోబస్తు నిర్వహించాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.

## తొలివిడత పంచాయతీకి రెడీ

**జిల్లా సాధారణ పరిశీలకురాలు, ఐఏఎస్ అధికారి కొర్రా లక్ష్మీ**



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించే సిబ్బందికి సంబంధించిన మూడవ విడత ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు, ఐఏఎస్ అధికారి కొర్రా లక్ష్మీ సమక్షంలో,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

నల్గొండ, చండూరు డివిజన్లలోని 14 మండలాలలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. చండూరు, చిట్యాల, గట్టుప్పల్, కనగల్, కట్టంగూరు, కేతేపల్లి, మర్రిగూడ, మునుగోడు, నకిరేకల్, నల్గొండ, నాంపల్లి, నార్కెట్ పల్లి ,శాలిగౌరారం, తిప్పర్తి మండలాలలోని 2870 పోలింగ్ కేంద్రాలలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు గాను పిఓ ఓపిఓలు రెండవ ఓపిఓ మొత్తం కలుపుకొని 7892 మందిని విధులు నిర్వహించే విధంగా రాండమైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో పిఓలు 3444 , ఓపిఓలు 4448 మంది ఈ ర్యాండమైజేషన్ లో ఆయా పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని కేటాయించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పి సీఈఓ శ్రీనివాసరావు, నల్గొండ ఆర్డీవో వై అశోక్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏఓ మోతిలాల్, ఈ-డియం దుర్గారావు, ఎన్ఐసి అధికారులు ప్రేమ్, తదితరులు హాజరయ్యారు.

## రోడ్డెక్కిన డ్రైనేజీ నీరు

**హనుమాన్ టేకిడి, బొగ్గులకుంట, పొంగిపొర్లుతున్న డ్రైనేజ్**



**సుల్తాన్ బజార్, అక్షిత న్యూస్ :** గన్ పౌండ్రీ డివిజన్ లోని హనుమాన్ టెక్డి, బొగ్గులకుంట ప్రాంతాలలో డ్రైనేజ్ పొంగిపొర్లి రోడ్లపై పారుతుండడంతో ఆ ప్రాంతాలలో తీవ్ర దుర్గంధం వేద జల్లుతుంది. ఈ రోడ్డున వెళ్లే వాహనదారుడు పాదాచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దుర్వాసన ముక్కుపుట్టలు అదిరేలా ఉండడంతో స్థానిక ప్రజలు మీద జబ్బులను బారిన పడి ఆసుపత్రిపాలు అవుతున్నారు. గత కొన్ని రోజులుగా ఈ సమస్య తాండవిస్తున్న స్థానిక కార్పొరేటర్ గాని సంబంధిత అధికారులు కానీ పట్టించుకునే పాపాన పోవడం లేదు. వ్యాపారం సైతం ఈ దుర్గంధంతో వినియోదారులు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులు దృష్టికి స్థానిక ప్రజలు తీసుకుపోయిన ప్రయోజనం లేకపోయింది. డ్రైనేజీల పూడికి తీత విషయంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతున్న వారు తమకి పట్టనట్టు వ్యవహరిస్తుండడం తీవ్ర విమర్శలకు గురిచేస్తుంది. స్థానిక కార్పొరేటర్, ఇతర ప్రజా ప్రతినిధులు ఈ సమస్య పట్టించుకోకపోవడంతో ప్రజలు ఎవరికీ చెప్పుకోవాలని తెలియని పరిస్థితి నెలకొంది. అసలే చలికాలం ఆపై రోడ్లపై పొంగిపొర్లుతున్న డ్రైనేజ్ లతో ప్రజలు వివిధ వ్యాధుల బారిన పడి ఆర్థికంగా ఎంతో నష్టపోతున్నారు. ప్రజల గోడును పట్టించుకునే నాథుడే లేకపోతే ఎలా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు ముమ్మరం

**ఫరూక్ నగర్ మండలంలో 47 పంచాయతీలకు ఎన్నికలు..**

**15 పోలింగ్ కేంద్రాలలో 500 మందితో భారీ పోలీసు బందోబస్తు**

**410 పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు**




**షాద్ నగర్, అక్షిత న్యూస్ :** పంచాయితీ ఎన్నికల నిర్వహణకు అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందుగానే భద్రతా చర్యలు చేపడుతున్నారు. షాద్నగర్ నియోజకవర్గంలో అధికారులు పంచాయతీ పోలింగ్ ఆ తర్వాత కౌంటింగ్ సంబంధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు.

నియోజకవర్గంలో 153 గ్రామపంచాయతీలలో ఎన్నికల నిర్వహణ కార్యక్రమం సిబ్బందికి విధులు కేటాయించే కార్యక్రమం నియోజకవర్గంలోని ఆరు మండలాలలో కొనసాగుతుంది. ఇందుకు సంబంధించిన సామాగ్రి ఆయా మండల పరిషత్ కార్యాలయాలకు ఇప్పటికే చేరుకుంది. ఫరూక్ నగర్ మండలాన్నే తీసుకుంటే ఇక్కడ 47 గ్రామ పంచాయతీలకు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఎన్నికలకు సంబంధించి మొత్తం 410 పోలింగ్ స్టేషన్ లను ఏర్పాటు చేశారు. ఆయా స్టేషన్లకు సంబంధించి 553 మంది పిఓలు, 553 మంది ఓపివోలు పనిచేస్తున్నారు. ఇక 12 మంది రూట్ ఆఫీసర్లు, నలుగురు జోన్ ఆఫీసర్లు కూడా ఈ మండలానికి కేటాయించిన అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ఆర్వోను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారు. 410 పోలింగ్ స్టేషన్ల లో అయ్యవారిపల్లి ఏకగ్రీవం కావడంతో ఐదు పోలింగ్ స్టేషన్ లు రద్దు చేయబడ్డాయి. ఇక 12 రూట్లలో 35 బస్సులను విధులను నిర్వహించే సిబ్బంది కోసం ఏర్పాటు చేశారు. బుధవారం సిబ్బందులకు విధులు కేటాయించడం జరుగుతుందని, ఇప్పటికే వారికి అనుమతి పత్రాలు అందజేయడం జరిగిందని ఫరూక్నగర్ ఎంపీడీవో బన్సీలాల్ వెల్లడించారు. పోలీసుల సహకారంతో ఎన్నికలు అన్ని విధాల ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.



**ఫరూక్ నగర్ మండలంలో 500 మందితో బందోబస్తు**

మండల పరిధిలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు సిఐ విజయ్ కుమార్ తెలిపారు.

ఫరుక్ నగర్ మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మొత్తం 15 పోలింగ్ కేంద్రాలు అదేవిధంగా 410 పోలింగ్ స్టేషన్లలో మొత్తం 500 మంది పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నట్లు షాద్ నగర్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ తెలిపారు. ఇద్దరు ఏసీపీలు, 6 మంది సీఐలు, 30 మంది ఎస్ఐలు మిగతా సిబ్బంది మొత్తం 500 మందితో భారీ బందోబస్తు ఎన్నికల కోసం ఏర్పాటు చేయనున్నట్లు సిఐ విజయ్ కుమార్ తెలిపారు.. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనకు పాల్పడితే సహించేది లేదని చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# బోనస్ రాయబారిగా అనంత్ సోమాని

**కోల్కతా 67వ అశోక్ రుయా వింటర్ నేషనల్స్లో భాగంగా బోనస్ బ్రిడ్జ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా భాగస్వామ్యం**



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** పార్క్బన్స్ కార్టముండి, భారతదేశంలో కార్డులు కార్డ్ గేమ్ల ప్రముఖ తయారీదారు, పంపిణీదారు. దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మక దీర్ఘకాలంగా కొనసాగుతున్న బ్రిడ్జ్ టోర్నమెంట్లలో ఒకటైన 67వ అశోక్ రుయా వింటర్ నేషనల్స్ కోసం బ్రిడ్జ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ ఛాంపియన్షిప్ డిసెంబర్ 1 నుండి 11, 2025 వరకు కోల్కతాలోని బిస్వా బంగ్లా కన్వెన్షన్ సెంటర్లో జరుగుతుంది. అనుభవజ్ఞులైన ఆటగాళ్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన లెజెండరీ బోనస్ ప్లేయింగ్ కార్డ్లతో ఈ టోర్నమెంట్ నిర్వహించబడుతోంది. ఇవి ఆట స్థాయిని మెరుగుపరచడమే కాకుండా, బ్రిడ్జ్ ఆట యొక్క శాశ్వతమైన అందం చిరకాల ఆకర్షణను కూడా జరుపుకుంటాయని దేబాశిష్ రే, వైస్ ప్రెసిడెంట్, బ్రిడ్జ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అన్నారు

ఈ భాగస్వామ్యం కార్డులపై ఉన్న ప్రేమతో ఏకమయ్యే రెండు ప్రపంచాలను ఒక చోటికి తీసుకొస్తుంది. అద్భుతమైన కార్డులను తయారు చేసే నైపుణ్యం, బ్రిడ్జ్ ఆటలో వాటిని నైపుణ్యంతో వినియోగించే వ్యూహాత్మక ప్రతిభ.

బ్రిడ్జ్ అనేది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన మైండ్ స్పోర్ట్. ఇది చదరంగం తరహా ఆలోచనను, జట్టు ఆటలో ఉండే సమన్వయాన్ని మేళవించిన ఆటగా చెప్పబడుతుంది. జంటగా ఆడే ఈ గేమ్లో అదృష్టం కంటే తర్కం, ఏకాగ్రత, టీమ్వర్క్ ముఖ్యమైనవి. అందుకే ఇది మేధస్సును పరీక్షించే నిజమైన ఆటగా నిలుస్తుంది. బ్రిడ్జ్ను ఒలింపిక్ కమిటీ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారికంగా గుర్తించాయి. ఆసియా క్రీడలలో కూడా ఇది ఒక విభాగం, అక్కడ భారతదేశం అనేక పతకాలను సాధించింది. అలాగే ఐఐటిలు, ఐఐఎంల వంటి అగ్రశ్రేణి విద్యాసంస్థల్లో కూడా ఈ ఆట విస్తృతంగా ప్రాక్టీస్ చేయబడుతోంది, ఇది సమస్య పరిష్కారం నిర్ణయాత్మక నైపుణ్యాలను మెరుగుపరుస్తుందని దేబాశిష్ రే తెలిపారు. ఆరు దశాబ్దాలకు పైగా, అశోక్ రుయా వింటర్ నేషనల్స్ భారతదేశ బ్రిడ్జ్ సమాజానికి ప్రధాన వేదికగా నిలుస్తోంది. దేశం నలుమూలల నుంచి ఆటపై ప్రేమ, సవాలు స్నేహభావంతో కూడిన అనుభవాన్ని పంచుకునే ఆటగాళ్లు ఈ టోర్నమెంట్కు చేరుకుంటారు.

## వానరాల దాడులు

**ఇబ్బందుల్లో ప్రజలు**



**కొడిమ్యాల, అక్షిత న్యూస్ :** మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో కోతుల సంతతి రోజురోజుకి వృద్ధి చెంది వాటి బెడద మితిమీరిపోతుంది. ఇండ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, బడులు, వ్యవసాయ ప్రాంతాల్లో ఎక్కడ చూసినా వానర సైన్యమే. వీటి బెడదను నివారించడానికి తగు చర్యలు తీసుకుంటున్నా తిరిగీ మళ్లీ గ్రామాల్లోకి ప్రవేశిస్తున్నాయి. ఇండ్ల పైకప్పులను చిందర వందర చేయడం, ఇండ్లలోకి చొరబడడం, పంటలను పాడు చేయడం, మనుష్యులపై దాడి చేస్తూ గాయపర్చడం చేస్తున్నాయి. ఇలాంటిహాసంఘటనలు అక్కడక్కడా చోటు చేసుకుంటున్నా అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో వీటి మూలంగా ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కనుక సంబంధిత అధికారులు వీటి బెడద నుండి ఉపశమనం కల్గజేయాని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## అస్తిత్వ చిహ్నం తెలంగాణ తల్లి విగ్రహం

**జిల్లా అటవీశాఖ అధికారి అరవింద్ ప్రసాద్ రెడ్డి**







**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం, సాంస్కృతిక వారసత్వానికి తెలంగాణ తల్లి విగ్రహం ప్రతీకగా నిలుస్తుందని జిల్లా అటవీశాఖ అధికారి అరవింద్ ప్రసాద్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా ఐడిఓసి ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంగళవారం జిల్లా అటవీశాఖ అధికారి అరవింద్ ప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం, సాంస్కృతిక వారసత్వానికి తెలంగాణ తల్లి విగ్రహం ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఐడిఓసి లో ఏర్పాటు చేసిన ఈ విగ్రహం జిల్లా ప్రజలకు స్ఫూర్తి నింపేలా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ తరాలకు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు, విలువలను చేరవేయడానికి ఈ విగ్రహం ఉపయోగపడుతుందని తెలిపారు. ఐడిఓసి ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ విగ్రహం ఎత్తు 12 అడుగులు ఉండగా, దిమ్మె ఎత్తు ఆరు అడుగులు, మొత్తంగా 18 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



# గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**రాయపర్తి అక్షిత ప్రతినిధి:** గ్రామ అభివృద్ధి గ్రామ ప్రజల చేతుల్లోనే ఉందని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచి అభ్యర్థిని, 14 వార్డు మెంబర్లను గెలిపించాలని మంగళవారం రాయపర్తి మండల కేంద్రంలోని పురవీధుల్లో ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థినీ గెలిపించే బాధ్యత మీది గ్రామ అభివృద్ధి బాధ్యత నాది అని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎన్నిక ప్రచారంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భం గా వారికి కాంగ్రెస్ నాయకులు డీజే పాటలతో డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించి రోడ్ షో లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కుంట వినోద ను గెలిపించాలని కోరారు. ప్రజలు అధికారంలో ఉన్న పార్టీకి ఓటేస్తే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంచిందన్నారు. మహిళా సంఘాల అభివృద్ధి కోసం మండల సమైక్య సభ్యుల కోసం పెట్రోల్ బంకు ను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అర్హులైన ప్రతి పేద వాడికి ఇందిరమ్మ ఇండ్లను అందించామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్,వార్డు సభ్యులను అధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, ఆకుల సురేందర్ రావు, మచ్చ లక్ష్మీనారాయణ, బిల్లా సుభాష్ రెడ్డి, రెంటాల గోవర్ధన్ రెడ్డి, మచ్చ రమేష్, అయిత అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## మీ ఆశీర్వాదం తోడుంటే కేసారాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా...



**భువనగిరి /అక్షిత న్యూస్:** భువనగిరి మండల పరిధిలోని కేసారం గ్రామ సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే గ్రామ అభివృద్ధికి పాటు పడతానని, సర్పంచ్ అభ్యర్థి కమ్మగాని మనోహర నరసింహ అన్నారు.మంగళ వారం గ్రామంలో విస్తృతంగా పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించి ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.గ్రామ ప్రజలకు సేవచేయాలనే లక్ష్యంతో మీ ముందుకు వచ్చానని గ్రామాన్ని అన్ని రకాల అభివృద్ధి చేసి జిల్లాలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చు దిద్దుతానన్నారు.రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధే ధ్యేయంగా నిస్వార్థంగా పనిచేస్తానన్నారు.

## వృద్ధాశ్రమం 'మెర్సీ హెూమ్'లో సేవా కార్యక్రమం




**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** మంగళవారం నాడు15వ బెటాలియన్ కమాండెంట్ యస్. పెదబాబు ఆదేశాల మేరకు, అడిషనల్ కమాండెంట్ ఏ.అంజయ్య ,అసిస్టెంట్ కమాండెంట్ యస్. శ్రీధర్ రాజా పర్యవేక్షణలో అన్యువల్ రిఫ్రెషర్ కోర్స్ లో భాగంగా సీ కంపెనీ అధికారులు, సిబ్బంది కలిసి వేంసర్ నందు ఉన్నటువంటి వృద్ధాశ్రమం 'మెర్సీ హెూమ్' ను సందర్శించారు.

యస్. శ్రీధర్ రాజా వారితో స్నేహపూర్వకంగా మాట్లాడి వృద్ధులకు పండ్లు, కూరగాయలు, సబ్బులు, దుప్పట్లు, నిత్యావసర వస్తువులు అందజేశారు. వారిలో ఆత్మవిశ్వాసం ప్రోత్సాహం పెరిగేలా నిత్య వస్తువులు నిర్వాహకులకు అందించారు.ప్రతి అన్యువల్ రిఫ్రెషర్ కోర్సులో భాగంగా ఒక అనాథాశ్రమం లేదా వృద్ధాశ్రమాన్ని సందర్శించి సహాయం అందించడం 15వ బెటాలియన్ సంప్రదాయంగా కొనసాగుతోంది. కార్యక్రమంలో అర్ఐలు, ఆర్ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా చందానగర్ లో మైనారిటీ నాయకుల జన్మదిన వేడుకలు..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** శేరిలింగంపల్లి నియోజకవర్గం కు చెందిన శేరిలింగంపల్లి మైనారిటీ ఛైర్మెన్ ఖాజా అజీముద్దీన్ జన్మదిన వేడుకలు చందానగర్ లో సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు. తొలుత వారిని శాలువాలతో సత్కరించి పూల మాల వేసి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రంగా రెడ్డి జిల్లా మైనారిటీమైనారిటీ వైస్ చైర్మన్ అయాజ్ అహ్మద్ ఖాన్ కుమారుడు అలీ అహ్మద్ ఖాన్ జన్మదిన వేడుకలు మంగళవారం రోజు వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ జహంగీర్, చందానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కట్ల చంద్రశేఖర్ రెడ్డి , ఆలీ బాబా, నందు, లతీఫ్ ఖాన్, రాములు తదితరులు పాల్గొని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాలతో సత్కరించి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఆత్మ రక్షణ విద్య పీఎం శ్రీ ఎంపికల్లో అవకతవకలు

### జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన కరాటే అసోసియేషన్

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ఇటీవల జిల్లా మొత్తానికి పీఎం శ్రీ స్కీం ద్వారా 25 గవర్నమెంట్ ఉన్నత పాఠశాలల్లో 8, 9,10 తరగతి చదువుతున్న బాలికలకు ఆత్మరక్షణ విద్య(కరాటే విద్య)ను నేర్పించుట కొరకు డిఇఓ ఆఫీసు నుండి ఎంపిక లిస్టు వచ్చింది. వచ్చిన మరునాడే జిల్లా కరాటే అసోసియేషన్ బాధ్యులు జిల్లా కార్యదర్శి వి.పిచ్చయ్య ఆధ్వర్యంలో డీఈఓ కి ఫిర్యాదు చేయడం జరిగింది. మొదటి ప్రాధాన్యత ఆడ శిక్షకులకు రెండవ ప్రాధాన్యత మగ శిక్షకులకు ముఖ్యంగా సీనియర్ శిక్షకులకు ప్రాధాన్యత ఇవ్వాలి అలా కాకుండా జూనియర్ శిక్షకులకు ప్రాధాన్యత ఇచ్చారని సీనియర్ శిక్షకుడు దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు తొలగించారని ఎంపిక చేసిన లిస్టు సక్రమంగా లేదని వాటిని రద్దు కోరుతూ పారదర్శకంగా అనుభవం కలిగిన శిక్షకులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గతంలో ఆడపిల్లలకు శిక్షణ ఇవ్వాలంటే 50 సంవత్సరముల వయసు పైబడి ఉండాలని నిబంధన ఉండేది అని వారు ప్రస్తుత లిస్టులో 21, 23, 25, 26 సంవత్సరములు వయసు వారి పేర్లు ఉన్నాయి అని కొందరు చదువుకునే పిల్లల పేర్లు ఉన్నాయి. శిక్షణ కణం వారానికి ఆరు రోజులు నెలకు 20 రోజులు మూడు నెలలకు 72 రోజులు శిక్షణ కాలంలో పేర్కొన్నారు పై వారికి ఎలా సాధ్యపడుతుంది ?ఇట్టి విషయాన్ని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకు వెళితే డిఇఓ ని కలవమన్నారు అని డిఇఓ ఆఫీస్ వారిని కలిస్తే డిప్యూటీ ఎస్ ఓ ని కలవమన్నారు తిరిగి తిరిగి కలెక్టర్ కు రెండవ ఫిర్యాదు చేయడం జరిగినది. జిల్లా కరాటే అసోసియేషన్ జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని అర్హత కలిగిన శిక్షకులను ఎంపిక చేయాలని కోరుతున్నారు. ఎంపిక సమయంలో వారికి ఉన్న అర్హతలు వారు ఇచ్చే ప్రదర్శన ఫిజికల్ గా చూసి ఎంపిక చేసినట్లయితే గవర్నమెంట్ వారు పెట్టిన స్కీము కు న్యాయం జరుగుతుందని దీనిపై ప్రతి ఒక్క అధికారిని పర్యవేక్షకులుగా నియమించాలని నిధులు దుర్వినియోగం కాకుండా క్రీడా తనిఖీలు శిక్షణా కాలంలో చేయాలని అప్పుడే నిజమైన శిక్షణ ఇచ్చినట్లు అవుతుందని కలెక్టర్ ని ఖమ్మం జిల్లా కరాటే అసోసియేషన్ కోరుతున్నది అని కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదు లో కోరారు.

## శ్రీ ఎల్లమ్మ కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్న యలమంచి ఉదయ్ కిరణ్ టీం సభ్యులు...



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** మియాపూర్ స్టాలిన్ నగర్ లో ఎల్లమ్మపోచమ్మ దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ స్టాలిన్ నగర్‌లో నిర్వహించిన పవిత్ర శ్రీ రేణుక ఎల్లమ్మ కల్యాణ మహెూత్సవంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు యలమంచి ఉదయ్ కిరణ్ ను శాలువాతో సత్కరించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో వంశీ, గోకినేపల్లి రమేష్, రత్నాచారి, వాసు, రాహుల్, గోపి, వినోద్, వినయ్ పాల్గొని, భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు, సంప్రదాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి దివ్య ఆశీర్వాదాలు అందుకున్నారు.ఈ మహెూత్సవంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది కల్యాణం అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమం, ఇందులో పెద్ద సంఖ్యలో భక్తులకు ఆత్మీయతతో, సేవాభావంతో అన్నప్రసాదం అందించారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY

# కోడూరు అభివృద్ధికి కృషి

**ఆదరించి...ఈటే ఉమాదేవి రవీందర్ ఓటివ్వండి**

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** నియోజకవర్గంలోని కోడూరు గ్రామంలో ప్రజలు మార్పుకు అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఈటే ఉమాదేవి రవీందర్ కు మద్దతుగా ప్రకటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కోడూరు గ్రామం అభివృద్ధి దిశగా అడుగులు వేయాలంటే కలహాలు లేని కోడూరు అవసరమని తెలిపారు. "ప్రజలకు సేవ చేయాలన్న మంచి ఆలోచనతో ముందుకు వస్తున్న ఈటె ఉమాదేవి రవీందర్ ఉంగరం గుర్తు పైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలి" అని ఆయన ప్రజలను కోరారు. గత పది సంవత్సరాలుగా కోడూరులో అభివృద్ధి నిలిచిపోయిందని ఎమ్మెల్యే విమర్శించారు. "సొంత బిడ్డనే చూసుకోని వారు, గ్రామ ప్రజలను ఎలా చూసుకుంటారు?" అని ప్రశ్నిస్తూ, కోడూరు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే విధంగా గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ప్రజలకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఆర్టీసీ బస్ లలో ఉచిత ప్రయాణ సౌకర్యాలు అందిస్తున్నామని, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశామని ఆయన గుర్తు చేశారు. గ్రామంలోని ప్రతి వాడాలో సీసీ రోడ్ల నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కోడూరు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రజలు ఒకతాటిపైకి రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సర్పంచ్ అభ్యర్థి ఈటె ఉమాదేవి రవీందర్, నాయకులు ఖాజా, కేశవులు, , ఆంజనేయులు, అంజి, పురుషోత్తం, రామస్వామి, ప్రసాద్, చందు, కృష్ణ యాదవ్, డాక్య నాయక్, రమేష్, అర్జున్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

**రాష్ట్ర సాధనలో కేసీఆర్ ఒక చరిత్ర**

**మహేందర్ కుమార్**

**సుల్తాన్ బజార్, అక్షిత న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ ఒక చరిత్ర అని గోషామహల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జి ఆర్వీ మహేందర్ కుమార్ అన్నారు.

మంగళవారం గోషామహల్ నియోజకవర్గంలోని పలుచోట్ల బిఆర్ఎస్ జెండా ఆవిష్కరించి గోడేకి ఖబర్ లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి తరువాత రహీంపురలోని తెలంగాణ తల్లి విగ్రహానికి కూడా పాలాభిషేకం అక్కడ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1969 లోనే తెలంగాణ ఉద్యమం ప్రారంభమైనప్పటికీ, నాటి నాయకులు కేంద్రప్రభుత్వం కు తలొగ్గి ఉద్యమాన్ని నీరుగార్చేవారని పేర్కొన్నారు.



400 మంది మరణించిన విషయాన్ని గుర్తు చేశారు. 2001 సంవత్సరంలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటు చేసి సుదీర్ఘ కాలం పోరాటం చేసి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నించారని చెప్పారు. ఉద్యమంలో కేసీఆర్ అనుసరించిన అహింసా మార్గంలో పోరాడారని తెలిపారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో కేసీఆర్ నవంబర్ 29, 2009 న ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు డిసెంబర్ 9 న ప్రకటన చేసిందని తెలిపారు. చరిత్రలో నిలిచిపోయే ఈరోజును విజయ్ దివస్ గా ఘనంగా జరుపుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ. వాసుదేవ రావు,సురేష్ ముదిరాజ్, మీసాల క్రాంతి, శ్రీనివాస్ యాదవ్, బద్రి, నవీన్ వర్మ, నాగరాజ్ గుప్త, సునీల్ సింగ్, కిశోరె గుప్త, బి రాజేందర్, అశ్విన్,ఎర్ర రవి, మహమ్మద్ ఈసా, జగదీష్ గుప్త పలువురు మాజీ కార్పొరేటర్ లు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆశీర్వదిస్తే..ఆదర్శంగా తీర్చిదిద్దుతా...



**గుండాల /అక్షిత న్యూస్ :** గుండాల మండల పరిధిలోని అంబాల గ్రామ సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే గ్రామ అభివృద్ధికి పాటు పడతానని, సర్పంచ్ అభ్యర్థి జక్కుల రాణమ్మయాదయ్య అన్నారు. మంగళవారం గ్రామంలో విస్తృతంగా పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించి కత్తెర గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.గ్రామ ప్రజలకు సేవచేయాలనే లక్ష్యంతో మీ ముందుకు వచ్చానని గ్రామాన్ని అన్ని రకాల అభివృద్ధి చేసి జిల్లాలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చు దిద్దుతానన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధే ధ్యేయంగా నిస్వార్థంగా పనిచేస్తానన్నారు.

## నిషేధాజ్ఞలు అమలు:సిపి




**వరంగల్, అక్షిత బ్యూరో:** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల నిర్వహణలో భాగంగా ఈ నెల 11వ తారీకును వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాల పరిధిలో జరిగే మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ జరిగే ప్రాంతాల్లో శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో బి.ఎన్.ఎస్. ఎస్ సి. ఆర్. పిసి 163 ప్రకారం ప్రజలు ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుంపులు గా చేరడం నిషేధించడం జరిగింది. ఈ నిషేధం బుదవారం అనగా 10 తారీఖు ఉదయం 6 గంటల నుండి గురువారం రాత్రి 8 గంటల వరకు అమలులో వుంటుందని. ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ హెచ్చరించారు.

## బండ సోమారం గ్రామ సర్పంచ్‌గా ఒక్క అవకాశం ఇవ్వండి

**ఉంగరం గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించండి**

**సర్పంచ్ అభ్యర్థి కాటిక జంగయ్య యాదవ్ యాదవ్**



**భువనగిరి/ అక్షిత న్యూస్:** బండ సోమారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని సర్పంచ్ అభ్యర్థి కాటిక జంగయ్య యాదవ్ యాదవ్ తెలిపారు. మంగళవారం రోజున ఆయన ఇంటింటి ప్రచార కార్యక్రమం ఈ ప్రచార కార్యక్రమంలో ఆయన ఓటర్లతో మాట్లాడుతూ అభివృద్ధి చేయడానికి మీ ముందుకు వస్తున్నానని గ్రామంలోని ప్రధాన సమస్యలలో కోతుల సమస్యను త్వరగా తీర్చే పరిష్కారం మార్గం చూపుతానని ఆయన హామీ ఇచ్చారు.గ్రామంలో డ్రైనేజీ, సీసీ రోడ్లు, త్రాగునీటి సమస్య వంటి మౌలిక వసతులన్నింటినీ సమగ్రంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. వెనుకబడిన బండ సోమారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని తెలిపారు "మమ్మల్ని ఆదరించండి, ఆశీర్వదించండి. ఉంగరం గుర్తుకు మీ ఓటును వేసి అఖండ మెజారిటీతో గెలిపించండి" అని ఓటర్లను ఆయన కోరారు.

## శామీర్ పేట్‌లో దీక్ష విజయ్ దివస్ కార్యక్రమం



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** భారతదేశంలో అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిద్దిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్ మధుకర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు శామీర్ పేట్ మండల కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు దీక్ష విజయోత్సవ దివస్ కార్యక్రమం నిర్వహించారు. కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం దీక్షకు పూనుకుని ఢిల్లీ మెడలు వంచి డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ప్రకటనను సాదించిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ఉద్యమం నుండి 10 సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి వరకు కేసీఆర్ దేశ చరిత్రలో నిలిచిపోయారన్నారు. అభివృద్దిలో, సంక్షేమంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోయారన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కరిని అడిగినా తెలంగాణ అంటే కేసీఆర్, కేసీఆర్ అంటే తెలంగాణ అని చెప్పుకుంటారన్నారు. కేసీఆర్ హాయాంలో చేసిన అభివృద్ధి గ్రామాల్లో కనపడుతుందన్నారు. అలాంటి గ్రామాలు కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో మల్లి కరువు తీసుకువచ్చిందని, మల్లి కేసీఆరే కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. వీటన్నింటికి గుర్తుగానే విజయోత్సవ దివస్ కార్యక్రమాన్ని చేసుకోవడం జరిగిందన్నారు. మరో మూడ సంవత్సరాల తరువాత మల్లి రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని, కేసీఆర్ మల్లి సీఎం అయ్యి రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట్ సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, అనిల్, పవన్, చాంద్ పాషా, నవీన్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో బిఆర్ఎస్ సంబరాలు..



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి పట్టణంలో తెలంగాణ సాధనకు ప్రాణం పెట్టి పోరాడిన కేసీఆర్ దీక్ష విజయవంతమైన డిసెంబర్ 9ని పురస్కరించుకుని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు విశేషంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమాన్ని సత్తుపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మహేష్ మాట్లాడుతూ, రాష్ట్ర సాధనలో కేసీఆర్ చేపట్టిన దీక్ష తెలంగాణ ప్రజల పోరాట చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. తెలంగాణా తల్లి కరుణ కటాక్షాలతో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.పాలాభిషేకం అనంతరం బిఆర్ఎస్ శ్రేణులు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ శ్రేణులు ఏకతా, సంకల్ప సూచకంగా పింక్ బెలూన్లను ఆకాశంలోకిఎగురవేశారు.కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, టౌన్ అధ్యక్షులు, యువజన విభాగం ప్రతినిధులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రాంతం మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించేలా సంబరాలు జరిగాయి.

# కొత్తకోట పోలీస్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

### కేసుల్లో సీజ్ అయిన వాహనాల క్రమబద్ధీకరణపై ఎస్పీ ఆదేశాలు

### పోలీస్టేషన్ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి కొత్తకోట పోలీస్టేషన్‌ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ ప్రాంగణం, రిసెప్షన్, లాకప్, రికార్డు గదులను, కేసుల్లో సీజ్ అయి పోలీస్టేషన్లో ఉన్న వాహనాలను పోలీస్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ...పోలీస్టేషన్ అనేది ప్రజలకున్న మొదటి నమ్మకం. ఇక్కడికి అడుగు పెట్టిన పౌరుడు ముందుగా స్టేషన్ రూపం చూస్తాడు, తర్వాత పోలీసు సేవను చూస్తాడు.



పరిశుభ్రతలో రాజీ ఉండకూడదని పనిఒత్తిడి ఎంత ఉన్నా, స్టేషన్‌ను శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి విధని అలాగే నేర నిరోధం కేవలం నేరస్థుడిని పట్టుకోవడంలోనే కాక, కేసులకు సంబంధించిన అన్ని సాక్ష్యాలను సమగ్రంగా కాపాడడంలో ఉందని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రతి అధికారి తన విధులు ప్రజల న్యాయపోరాటానికి బాటలు వేయడంలో కీలకమని ఎస్పీ సూచించారు.స్టేషన్ ప్రాంగణ పరిశుభ్రత లేమిని సూచిస్తూ ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెచ్చరించారు.అదేవిదంగా స్టేషన్ ఆవరణలో కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు క్రమబద్ధంగా, శుభ్రంగా లేకుండా ఉన్న విషయాన్ని ఎస్పీ గుర్తించి కేసులో సీజ్ అయిన వాహనం అనేది కేవలం పరికరం కాదు అది న్యాయానికి మౌన సాక్ష్యం. అలాంటి సాక్ష్యాన్ని నిర్లక్ష్యం చేయరాదాని వెంటనే వాహనాలన్నింటినీ శుభ్రపరచి, కేసు వారీగా క్రమబద్ధీకరించి, రికార్డుల్లో సరిగా నమోదు చేయాలని ఎస్పీ అన్నారు.

ఈ తనిఖీలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు, కొత్తకోట సీఐ రాంబాబు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు, కొత్తకోట ఎస్సై ఆనంద్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు వరి నారు మడులలో జాగ్రత్తలు పాటించాలి

### జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ



**రాయపర్తి:** మండలంలోని పలు గ్రామాలలో వరి నారు మడులను జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు పలు సూచన చేశారు. రైతులు ఆథరైజ్డ్ డీలర్ దగ్గర మాత్రమే విత్తనాలు కొనుక్కోవాలని అదేవిధంగా కొన్న రసీదు బిల్లు పంట కాలమయ్యేంతవరకు దగ్గర ఉంచుకోవాలని, వరి పంటలో రకాన్ని బట్టి విత్తనాలు ఒకరోజు ఎండబెట్టుకొని, తర్వాత తడి బస్తాలో మండె కట్టి తర్వాత మొలకు వచ్చిన విత్తనాలను విడివిడిగా చేసుకొని నారు మడిలో చల్లుకోవాలని నారు మడి కొంచెం ఎత్తుగా చేసుకొని నీరు నిలవకుండా ఉండే ప్రదేశంలో నారు మడి తయారు చేసుకోవాలని మొలక వచ్చిన గింజలను నారు మడిలో పోసుకొని పది రోజుల తర్వాత 3జీ గుళికలు వేసుకోవాలి, అదేవిధంగా రెండు రోజులకు ఒకసారి నీటిని మార్చుకోవాలని యాసంగిలో చలి ప్రభావం ఎక్కువ ఉండటం వల్ల వరి నారు ఎదుగుదల తక్కువ ఉంటుంది కాబట్టి నారు మడి పై మంచు పడకుండా చలి తగలకుండ పలుచటి వస్త్రాన్ని కప్పుకున్నట్లయితే నారు ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. నారు పీకే వారం రోజులకు ముందు గుళికలు వేసుకున్నట్లయితే ఎటువంటి పురుగులు ఆశించకుండా ఉంటుందని అదేవిధంగా వరి కోతల తర్వాత వరి కొయ్యకాలను కాల్చవద్దు అని సూచించారు. వరి కోయకలు కాల్చినట్లయితే నేల సాంద్రత తగ్గిపోయి నేలలో ఉన్న సూక్ష్మజీవులు కూడా చనిపోయి పంట దిగి దిగుబడి ఆశించినంతగా రాదని, నేలలో ఉన్న సేంద్రియ కార్బనాన్ని తగ్గిస్తూ నేల యొక్క సాంద్రతను తగ్గడం, వాయు కాలుష్యం జరుగుతుందని అన్నారు. వరి కొయ్యకాలను కాల్చకుండా నీళ్లు పెట్టి సింగిల్ సూపర్ ఫాస్పేట్ వేసి కలియ దున్నుకునట్లయితేనేల ఆరోగ్యవంతగా మారి పోషకాలను పొలానికి అందిస్తుందని మొదటి దశలో గుళికలు యూరియా వాడుతూ పైపాటుగా నానో యూరియా కూడా వాడుకోవాలని రైతులకు సూచించారు.

## చెర్వుమదారం సర్పంచ్ పీఠం కాంగ్రెస్ పార్టీదే

### సర్పంచ్ అభ్యర్థి యడవల్లి శ్రీను



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తారని నేలకోండపల్లి మండలంలోని చెర్వమదారం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి యడవల్లి శ్రీను తెలిపారు. సొమవారం ఆయన పార్టీ శ్రేణులు మద్దతుదారులతో కలిసి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచారన్నారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఆరు గ్యారంటీల అమలు ఉచిత విద్యుత్ సన్నబియ్యం వరి మద్దతు ధర బోనస్ రుణమాఫీ మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి పథకాలు అమలుతో ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టనున్నారని ధీమా వ్యక్తం వ్యక్తం చేశారు.గ్రామంలోని 12 వార్డులతో కలిపి మొత్తం 4029 మంది ఓటర్లు ఉన్నారని ప్రతి వార్డులో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు.సర్పంచ్ గా గెలిచిన వెంటనే గ్రామంలో త్రాగు నీటి సౌకర్యం సీసీ రోడ్లు సైడ్ డ్రెయినేజీ అంతర్గత రోడ్ల నిర్మాణం చేపడుతానని వీధి దీపాలు ఏర్పాటు చేసి గ్రామాన్ని స్వచ్ఛ పరిశుభ్రతగా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు.జిల్లా కాంగ్రెస్ నాయకులు వెన్నుపూస సీతరాములు నేల్లూరి భద్రయ్య కోడాలి గోవిందరావు వి నాగేశ్వరరావు బి లక్ష్మీనారాయణ సూరెపల్లి రవి నందిగామ రవి ఎడవెల్లి సైదులు నందిగామ సత్యం యకదనం నాగేశ్వరావు ఆశీస్సులతో సర్పంచ్ గా గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.